క్లుప్తంగా

ఛత్రపతి చరిత్ర తెలుసుకోవాలి


శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ తదితరులు

తాండూరు రూరల్: ప్రతి ఒక్కరూ శివాజీ, భగత్ సింగ్ చరిత్ర తెలుసుకోవాలని చెంగోల్ సర్పంచ్ మల్లీశ్వరిగౌడ్ అన్నారు. బుధవారం గ్రామ శివారు బైపాస్ రోడ్డు పక్కనే ఛత్రపతి శివాజీ భారీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత శివాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, హిందువుగా పుట్టి.. హిందువుగా పెరుగుతున్నాం. కనుక శివాజీ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, నాయకులు శేఖర్‌గౌడ్, వేణుగౌడ్, రాకేష్‌గౌడ్, శివాజీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ


విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న దాత తదితరులు

ధారూరు: మండల కేంద్రంలో బుధవారం మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. విగ్రహ దాత బస్వలింగం సీనియర్ న్యాయవాది సంపూర్ణానందరావు, వీరశైవ సమాజం కమిటీ సభ్యుడు జ్ఞానేశ్వర్, శివకుమార్, అమరేశ్వర్‌రావు, శివానందం, నాగభూషణం, కిరణ్‌కుమార్, సాయి, సంతోష్ తదితరులతో పూజారులు చెన్నబసవయ్యస్వామి, కుమారస్వామీలు పూజా కార్యక్రమాలు చేయించారు.

ఉన్నత చదువులతోనే వృద్ధి


ఎన్‌ఎస్‌ఎస్‌పై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ సులోచన, ప్రత్యేక అధికారి ఉమ

షాబాద్: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని లింగారెడ్డిగూడ సర్పంచ్ సులోచన, ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ ఉమ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో బాబుజాగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నారాయణగూడ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. డిగ్రీ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు ఈ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువును మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలన్నారు. కరోనా సమయంలో పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులు సమాజంతో మమేకం కావడానికి ఇలాంటి క్యాంపులు ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లేశ్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మాజీ సర్పంచ్ ఆత్మలింగం

శంకర్‌పల్లి: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం అన్నారు. బుధవారం శంకర్‌పల్లి అయ్యప్ప దేవాలయంలో హుండీ లాకర్‌కు ప్రముఖ వ్యాపారవేత్త కాశెట్టి చంద్రమోహన్ విరాళంగా రూ.4లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకురావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు దండు మోహన్, విశ్వేశ్వర్, జంగయ్య, శ్రీనివాస్, పాండు పాల్గొన్నారు.

నేడు మర్పల్లిలో 'మీతోనేను'

మర్పల్లి: మండల కేంద్రంలో గురువారం ఉదయం 7 గంటలకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 'మీతోనేను' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజమల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సమస్యలు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయోనని తెలుసుకునేందుకు అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి గ్రామంలో పర్యటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తప్పని సరిగా పాల్గొనాలని ఆయన కోరారు.


అనంతగిరి: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్


పరిగి: పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్

ఊరూరా ఉగాది ఉత్సవాలు

శోభకృత్ తెలుగు నామ సంవత్సర వేడుకలు ఊరూరా ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలు నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని సేవించి, తీపి వంటకాలను ఆరగించగా.. రైతులు సకుటుంబ సమేతంగా వ్యవసాయ భూముల్లో పండగ జరుపుకొన్నారు. వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి సాగు పనులు మొదలు పెట్టారు. సంధ్యవేళ దేవాలయాల ప్రాంగణంలో వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. వర్తమానం, భవిష్యత్ గురించి వివరించారు.

– సాక్షి, నెట్‌వర్క్


యాలాల: గిరిజాపూర్‌లో.. పచ్చడి పంపిణీ


పూడూరు: ఎన్కేపల్లిలో.. పంచాంగ శ్రవణం


ధారూరు: అంపల్లిలో..


పెద్దేముల్: మంబాపూర్‌లో..

పల్లెకు చేరిన ప్రాథమిక వైద్యం



చిన్న నందిగామలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన

- సర్కారు వైద్యం మరింత చేరువ
- ప్రారంభమైన 'పల్లె దవాఖానాలు'
- అందుబాటులో వెల్‌నెస్ సెంటర్లు

కొడంగల్: పల్లెల్లో ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానాలను ప్రారంభించడంతో సర్కార్ వైద్యం ప్రజలకు మరింత చేరువైంది. ఇన్నాళ్లు ధర్మాసుపత్రి వైద్యం కోసం గ్రామీణ ప్రజలు ఎదురు చూడడమో.. లేక మండల కేంద్రానికి వెళ్లడమో చేసేవారు. కానీ ఇప్పుడు జిల్లాలో సబ్ సెంటర్లను వెల్‌నెస్ సెంటర్లుగా మార్చడంతో పల్లె దవాఖానాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందుతోంది. కొడంగల్ మండలంలో ఐదు పల్లె దవాఖానాలు, రెండు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారు. చిన్న నందిగామ, రావులపల్లి, అంగడిరాయచూర్, రుద్రారం, హస్నాబాద్ గ్రామాల్లో పల్లె దవాఖానాలు, కొడంగల్ మున్సిపల్ పరిధిలో రెండు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. పల్లె దవాఖానలో ఒక డాక్టర్, మొదటి ఏఎన్ఎమ్, రెండో ఏఎన్ఎమ్, ఆశ కార్యకర్తలు విధుల్లో ఉంటారు. బస్తీ దవాఖానల్లో డాక్టర్, ఒక ఏఎన్ఎమ్, ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటారు. చిన్న నందిగామ, అంగడిరాయచూర్, రుద్రారం, హస్నాబాద్ గ్రామాల్లోని పల్లె దవాఖానాలు ప్రభుత్వ భవనాల్లో ఉండగా.. రావులపల్లి, కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండు బస్తీ దవాఖానాలు అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు. రోగులకు అవసరమైన మందులు, సామగ్రి అందుబాటులో ఉంచారు. ప్రైవేటు ఆస్పత్రుల కంటే మెరుగైన వైద్య చికిత్సలు ఈ ఆస్పత్రుల్లో అందుతున్నాయని పలువురు రోగులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎండ తీవ్రతకు ఉపశమనం



కొడంగల్: చలివేంద్రం ప్రారంభిస్తున్న పుట్టపర్తి సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు


తాండూరు: చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ రాజేందర్‌రెడ్డి, యువమంచ్ ప్రతినిధులు

చలివేంద్రం ప్రారంభంలో నిర్వాహకులు

కొడంగల్: కొడంగల్ బస్టాండ్ సమీపంలో పుట్టపర్తి సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, తాండూరు డిపో మేనేజర్ సమత, కంట్రోలర్ పీఎన్ రెడ్డి, సత్యసాయి భజన మండలి భక్తులు శ్రీనివాస్‌యాదవ్, వెంకట్, దశరథ్, రఘుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో..

తాండూరు: మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణం ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ప్రారంభించారు. ఇందిరాచౌక్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి, యువమంచ్ ప్రతినిధులు ప్రారంభించగా.. మిగతా రెండింటిని యువమంచ్ ప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో మంచ్ అధ్యక్షుడు బ్రిజ్ మోహన్‌బూబ్, కార్యదర్శి కిషన్‌రాతి, కోశాధికారి అరుణ్‌సార్దా, దినేష్ పర్తాని, రమేష్ చంద్ర సార్దా మన్మోహన్‌సార్దా, రమేష్ చంద్రబూబ్, కై లాష్ సార్దా, మధుసూదన్ సార్దా, రాజస్థాని మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మాసోని, దీపక్ గగ్రాని, కుంజ్‌మోహన్ సోని, సన్ని అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాలలో..

కొడంగల్ రూరల్: వేసవికాలంలో చలివేంద్రాలు ప్రయాణికులకు, బాటసారులకు ఉపశమనం కలిగిస్తాయని దుద్యాల సర్పంచు ఖాజామైనొద్దీన్, హస్నాబాద్ సర్పంచ్ ఫకీరప్ప అన్నారు. ప్రభాకర్ ఆధ్వర్యంలో గేటు సమీపాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు.

నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్


భగత్‌సింగ్ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్

చేవెళ్ల: ఈ నెల 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌సింగ్‌ల 92వ వర్ధంతులను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేశ్ చెప్పారు. చేవెళ్లలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ బాలురు వసతిగృహంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి సభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాదదాడులకు వ్యతిరేకంగా వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవాలని విద్యార్థి, యువతకు పిలుపునిచ్చారు. వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల వయస్సులోనే ఉరికొయ్యలపై ఉయాలూగిన వీరుడు భగత్‌సింగ్‌ని కొనియాడారు. చెరసాలను హేలన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతలన్నారు. భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల్లో మతం ఒకటంటూ.. మతంపై భగత్‌సింగ్ స్పష్టమైన వైఖరితో పోరాడినట్లు తెలిపారు. మతతత్వ శక్తుల పన్నాగాలను, అభివృద్ధి నిరోధకులను తిప్పికొట్టేందుకు నేటి విద్యార్థి, యువతరం ముందుకు రావాలని జరిపే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సురేశ్, శ్రీకాంత్, గోపాల్, విద్యార్థులు ఉన్నారు.

'ఉగాది' సరుకుల పంపిణీ

కొడంగల్: మండల పరిధిలోని టేకుల్‌కోడ్, పర్సాపూర్ గ్రామాల్లో పేదలకు బుధవారం కిరాణా సరుకులు పంపిణీ చేశారు. ఉగాది పండుగను పురస్కరించుకొని 'అమ్మానాన్న ఆర్గనైజేషన్ సోషల్ సర్వీస్' ఆధ్వర్యంలో పండుగకు కావాల్సిన సామగ్రి అందజేశారు. టేకుల్‌కోడ్‌లో రెండు, పాత కొడంగల్‌లో ఒక కుటుంబానికి సాయం చేశారు. ఆర్గనైజేషన్ నుంచి పేదలకు సాయం చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, నరేష్‌రాజ్ తెలిపారు.

పేద కుటుంబానికి చేయూత

పూడూరు: రోడ్డు ప్రమాదంలో మాదారం గ్రామానికి చెందిన ఎరికిచర్ల రవి రెండు కాళ్లు విరిగి, నిస్సహాయస్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి రూ.10 వేల నగదుతో పాటు, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసినట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు పెంటయ్య తెలిపారు. పది మందికి సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడా దొరకదని, తోచినకాడికి సాయం చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని పెద్దవేడు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దవేడు తండాలో హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. మారుమూల గ్రామాల్లో దేవాలయాలు నిర్మించి పూజలు చేస్తే మంచి జరుగుతుందన్నారు. పెద్దవేడు తండాలకు ఇప్పటి వరకూ దేవాలయం లేదు.. ప్రజలందరు పెద్దవేడు గ్రామానికి వచ్చి పూజలు చేసేవారని చెప్పారు. గ్రామస్తుల సహకారంతో హనుమాన్ దేవాలయం త్వరలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, గ్రామస్తులు నర్సింహులుగౌడ్, రఘుపతిరెడ్డి, అశోక్‌కుమార్, యాదయ్య, తండావాసులు కిషన్‌నాయక్, దుస్సుర్‌నాయక్, నర్సింహులునాయక్ తదితరులున్నారు.


ఆలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

- దేశ సంపదను పెద్దలకు దోచిపెడుతున్న కేంద్రం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య

పరిగి: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. సీపీఐ(ఎం) జన చైతన్యయాత్రను చేపట్టిందని, యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో జన చైతన్యయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ల కాలంలో అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. దేశాన్ని పెట్టుబడిదారులకు సొత్తుగా బీజేపీ మార్చిందని విమర్శించారు. అందుకే ఈనెల 24న నిజామాబాద్‌లో జన చైతన్యయాత్ర ప్రారంభించి, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి మీదుగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని వెల్లడించారు. 26 మధ్యాహ్నం పరిగి పట్టణ కేంద్రానికి చేరుకుంటుందని, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, యాదయ్య, సత్తయ్య, నర్సింహులు, రఘురాం, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శిలాఫలకానికే పరిమితం

మోక్షంలేని స్త్రీ శక్తి భవన నిర్మాణం


మంత్రి కేటీఆర్ ప్రారంభించిన శిలాఫలకం

వికారాబాద్ అర్బన్: స్వయానా రాష్ట పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు(కేటీఆర్) స్త్రీ శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినా.. సంబంధిత అధికారులు ఆ పనులు ప్రారంభించలేదు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కొత్తగడిలో మెప్మా ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2014లో రూ.11లక్షలు మంజూరు చేసింది. 2015 జనవరి 31న (ఎనిమిది సంవత్సరాల క్రితం) మంత్రి కేటీఆర్ వికారాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు ఆయన చేతుల మీదుగా ఈ భవన నిర్మాణానికి అధికారులు శిలాఫలకం వేయించారు. కానీ పనులు ఎందుకు ఆగిపోయాయో సంబంధిత అధికారుల వద్ద సరైన సమాధానం లేదు. సకాలంలో పనులు చేయనందున.. మంజూరైన నిధులు మాత్రం వెనక్కి వెళ్లిపోయినట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు.

ఘనంగా బలీరాం హెడ్గేవార్ జయంతి


జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రచారక్ శివ శంకర్‌జీ

కొడంగల్ రూరల్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ జయంతిని బుధవారం పట్టణంలోని మహాదేవుని ఆలయ ఆవరణలో ఆర్‌ఎస్‌ఎస్, హిందూవాహిని సంయుక్త ఆధ్వర్యంలో స్వయం సేవకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా భరతమాత, డాక్టర్ జీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాకారం చంద్రశేఖర్, ముఖ్యవక్త ఆర్‌ఎస్‌ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ శివ శంకర్‌జీ మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను 1925లో కేవలం 12మందితో ఆయన ప్రారంభించారని, ప్రస్తుతం దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో లక్షా 72వేలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశభక్తిని పెంపొందించుకుంటూ.. క్రమశిక్షణతో మెలుగుతూ అఖండ భారత నవ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడు డాక్టర్‌జీ అని కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన బలీరాం ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొడంగల్ సంఘ్ చాలక్ మల్లయ్య, సంఘ్ సేవకులు పాల్గొన్నారు.

26 నుంచి నాటక ప్రదర్శన


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

యాలాల: హాజీపూర్‌లో ఈనెల 26 నుంచి భక్త సిరియాల వీధి నాటక ప్రదర్శన చేయనున్నట్లు సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని సర్పంచ్, పలువురు గ్రామస్తులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతరించిపోతున్న వీధి నాటకాలకు ఊపిరి పోసేందుకు భక్త సిరియాల నాటక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌బాబా, గ్రామస్తులు శ్రీనివాస్, ఫకీరప్ప, లాలప్ప, మహిపాల్, మొగులప్ప, అనంతయ్య తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

షాబాద్: విద్యార్థులు సేవ కార్యక్రమాల్లో ముందుండాలని మద్దూర్ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.హెచ్. కిషన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మద్దూరులో విద్యార్థులు పరిసరాల పరిశ్రభతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సమస్యల పరిష్కారానికి విద్యార్థులు, యువత నడుంబిగించాలన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. దేశాభివృద్ధి యువత భుజ స్కంధాలపై ఉందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించిన్నట్లు తెలిపారు.

అరక పట్టి.. దుక్కిదున్ని

- భూమిని చదును చేసుకున్న రైతులు
- ఉగాది పర్వదినాన ముహూర్తం
- జిల్లాలో 5.90 లక్షల ఎకరాల్లో సాగు


వ్యవసాయ భూమిని చదును చేస్తున్న రైతు

తాండూరు: శోభకృత్ తెలుగు నామ సంవత్సరం ఉగాది నుంచి వ్యాపారులు, రైతులు నూతన కార్యక్రమాలు మొదలు పెడతారు. ముఖ్యంగా అన్నదాతలు వ్యవసాయ పనిముట్లకు పూజలు చేస్తారు. అనంతరం సాగుకు అనుకూలంగా దుక్కులు దున్ని భూమిని చదును చేయడం నాటి నుంచి ఆనవాయితీగా వస్తోంది. బుధవారం ఉగాది పర్వదినాన రైతులు అరక పట్టి దుక్కులు దున్నారు.

సాగుకు సిద్ధం

జిల్లాలో వానాకాలం సాగుకోసం రైతులు సిద్ధమయ్యారు. ఏటా సుమారు 6 లక్షల ఎకరాల్లో ఈ సీజన్‌లో పంట సాగవుతోంది. వర్షాధార పంటల ద్వారానే రైతులు సాగు చేస్తున్నారు. సాంప్రదాయబద్ధంగా ఈ సాగు పనులను ఉగాది నుంచి ప్రారంభిస్తారు. ఇందులో భాగంగానే బుధవారం అన్నదాతలు అరక పట్టి దుక్కులు దున్నారు. జిల్లాలో మొత్తం 525 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ఆయా గ్రామాల పరిధిలో 5.90లక్షల ఎకరాల్లో ప్రధానంగా పత్తి, కంది, మొక్కజొన్న, వరి, పెసర, మినుము తదితర పంటలు పండిస్తారు. ఇందులో ఏకంగా పత్తికి అధిక ప్రాధాన్యతగా.. 2.50లక్షల ఎకరాలు, కంది 1.60లక్షలు, వరి 1.20లక్షలు, మొక్కజొన్న 60 వేల ఎకరాల్లో ప్రధాన పంటలుగా సాగవుతున్నాయి. ఈ సారి పెసర, మినుము పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంచన వేస్తున్నారు.

పప్పు దినుసులపై ఆసక్తి..

వచ్చే వానాకాలం సీజన్‌లో పప్పు ధాన్యాల సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పప్పు దినుసుల సాగుకు అనుకూలంగా ఉండటంతో రైతులు ఆ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే జిల్లాలో కందిపప్పు సాగు ఏటేటా గణనీయంగా పెరుగుతూ వస్తోంది. మరోవైపు తాండూరు కందిపప్పు అంతర్జాతీయ స్థాయిలో భౌగోళిక గుర్తింపు పొందడంతో.. తాండూరు కందికి విపణిలో డిమాండ్ ఏర్పడి అధిక ధర పలుకుతోంది. కందితో పాటు పెసర, మినుము సాగుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.